

వీటి నగర్ (మాల్ )లో
వెలగని ఆకాశ దీపాలు


సాయి సూర్య
తెలంగాణ జిల్లాలు
గురువారం 10 ఏప్రిల్ 2025 | పేజీలు : 4


# కమ్మగుడ భూ వివాదంలో
# తీవ్ర ఉద్రిక్తత...





- భూవివాదం లో ఇరువర్గాల పరస్పర దాడులు..
- బస్సుల అద్దాలు ధ్వంసం..
- పలు బైక్ లకు నిప్పు పెట్టిన ప్లాట్ ఓనర్లు.
- బైకులు పూర్తిగా దగ్ధం.

తుర్కయంజాల్ ,సూర్య టుడే:
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. భూ వివాదంలో చెలరేగిన ఘర్షణ పరస్పర రాళ్లదాడులకు దారితీసింది. వివరాల్లోకి వెళ్తే... కమ్మగూడలోని సర్వే నెంబర్ 240, 241, 242లో 10.09 ఎకరాల భూమి విషయంలో ఓ మహిళకు అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చింది

దీంతో ఆ భూమి తమదేనంటూ కొన్నాళ్లుగా అక్కడ కబ్జా తీసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే ఆ ప్రాంతంలో వెంచర్లు వెలిసి, కొందరు ఇళ్లు కూడా నిర్మించుకున్నారు. దీంతో ప్లాట్లు, ఇళ్ల యజమానులకు, ఆ మహిళ వర్గానికి సంబంధించి గొడవలు జరుగుతున్నాయి. 10రోజుల క్రితం ప్లాట్లలో వేసిన కడీలను, ఇతరత్రా నిర్మాణాలను కూల్చారు. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున మరోసారి తమకు కోర్టు నుంచి ఉత్తర్వులు ఉన్నాయంటూ పలువురు ప్లాట్ల కడీలు, ఫ్రీ కాస్ట్ గోడలను కూల్చివేసేందుకు యత్నించారు. దీంతో స్థానిక ప్రజలు, ప్లాట్ల యజమానులు కబ్జాకు యత్నిస్తున్న వారిని అడ్డుకున్నారు. ఇరువర్గాలు తీవ్రంగా ప్రతిఘటించడంతో ఉద్రిక్తతకు దారితీసింది. పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు.

ఘటన లో బైకులకు నిప్పించడంతో పూర్తిగా దగ్ధం అయ్యాయి.ఘర్షణలో పలువురు గాయపడినట్లు తెలుస్తోంది. స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున తిరగబడటంతో కబ్జాకు యత్నిస్తున్న వ్యక్తులు అక్కడి నుంచి పరారయ్యారు. విషయం తెలుసుకున్న వనస్థలిపురం పోలీసులు భారీగా మోహరించి, పరిస్థితులను అదుపులోకి తెచ్చారు.

## పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని
# గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం

ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ఏప్రిల్ 9
పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామెల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా సిపిఎం ఆధ్వర్యంలో బుధవారం ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తాలో గ్యాస్ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేసి మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సామేలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ముడిచమురు ధరలు తగ్గుతుంటే భారత దేశంలో బిజెపి మోడీ ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపే విధంగా గ్యాస్ ధరలు పెంచడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్యాస్ పై 50 రూపాయలు ధరలు పెంచడం వల్ల ఇతర నిత్యవసర సరుకుల ధరలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే పెరిగిన ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉచిత సన్న బియ్యం అంటూనే మరోపక్క ఇలాంటి గ్యాస్ ధరలు పెంచడం ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. పెట్టుబడిదారులకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు ఇస్తు ప్రజలపై బారాలు మోపడం ద్వారా మోడీకి ఎవరి మీద ప్రేమ ఉందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర సరుకుల ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతూ వారు కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే ప్రజల జీవనం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని మహిళలు మళ్లీ కట్టెల పొయ్యి మీద వంట చేసుకునే రోజులు బిజెపి తీసుకువచ్చే విధంగా విధానాలు అవలంబిస్తున్నారని ఎద్దేవా చేశారు. కనుక వెంటనే పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని ఆయన కేంద్ర ప్రభుత్వాని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా నాయకులు జంగయ్య, జగన్, మున్సిపల్ కార్యదర్శి ఎల్లేశ, మండల నాయకులు వెంకటేష్, ముసలయ్య, ఆనంద్,



లింగస్వామి, నరసింహ, జంగయ్య, ప్రభుదాస్ , శంకర్, వీరేష్, స్వామి, దాసు, యాదగిరి, బిక్షపతి, బాలరాజ్, మహేష్, తరంగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సహకారం వెలకట్టలేనిది

-బోరు బావి కోసం ఎమ్మెల్యే నిధులతో 2 లక్షలు మంజూరు
-ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
-చింతపట్ల లో త్రాగునీటి పరిష్కారం
-మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి



యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 09):. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి సహకారం వెల కట్టలేనిది అని మాజీ సర్పంచ్ లిక్కి సరిత పాండురంగారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు పెండ్యాల యాదగిరి అన్నారు. బుధవారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో, మిషన్ భగీరథ త్రాగునీరు సరిపోకపోవడంతో , వేసవికాలం దృష్ట్యా భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో గ్రామ ప్రజలు త్రాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే రంగారెడ్డి దృష్టికి కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు చెప్పడంతో, వెంటనే ఎమ్మెల్యే స్పందించి తన సొంత నిధులతో 2 లక్షలు నిధులు మంజూరు చేశారు.

గ్రామపంచాయతీ అధికారులు శ్రద్ధ తీసుకొని లక్ష్మీ చెరువులో బోరు వేయగా మూడించులు నీళ్లు వచ్చాయి. గ్రామస్తులు ఆనందం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యేకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామపంచాయతీ అధికారులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లిక్కి సుధాకర్ రెడ్డి, మంతాపురం వేణు, కర్కే మల్లేష్, పెండ్యాల ప్రవీణ్, గ్రామ సెక్రెటరీ రవికుమార్ రెడ్డి, సిబ్బంది కందు కూరి దానయ్య, కాయితి బుచ్చిరెడ్డి, మస్కు రాములు తదితరులు పాల్గొన్నారు.

### గొడకొండ్ల లో ముగిసిన శ్రీ సీతారామచంద్ర స్వామి

## వార్షిక బ్రహ్మోత్సవాలు.




చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతి ఏప్రిల్ 9 చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామంలో గతవారం రోజులుగా నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ ఆంజనేయస్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నేటితో ముగిసాయి. ఈ సందర్భంగా శ్రీరామనవమిని పురస్కరించుకొని శ్రీ సీతా రామచంద్ర మూర్తుల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా కన్నుల పండుగగా వేలాది మంది భక్తులు నడుమ ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులకు ప్రతినిత్యం అన్నదాన కార్యక్రమాన్ని భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అందజేసారు. పురాతన దేవాలయం కావడంతో ప్రతి ఏటా స్వామి వారి రథోత్సవాన్ని కూడా గ్రామ ప్రజలు భక్తిశ్రద్ధలతో లాగారు. వారం రోజులు గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ప్రతిరోజు రాత్రి సమయంలో ఆలయ ఆవరణలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, భజన, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి బుర్రకథ లాంటివి ఏర్పాటు భక్తులకు ఏర్పాటు చేశారు. ఆలయ అభివృద్ధికి వార్షిక బ్రహ్మోత్సవాలకు సహకరించిన దాతలకు శాలువాతో ఘనంగా సన్మానించి శ్రీ సీతారామచంద్ర స్వామి ఫోటో ప్రతిమను ప్రముఖులకు దాతలకు అందజేసారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా చింతపల్లి ఎస్ ఐ బి యాదయ్య తగిన బందోబస్తు ఏర్పాటు చేశారు. వార్షిక బ్రహ్మోత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆలయ కమిటీ చైర్మన్ ఆంగిరేకుల గోపాల్ కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పెంచిన సిలిండర్ పెట్రోల్ ధరలను తగ్గించాలి

## లిషాద్ నగర్ పట్టణ చౌరస్తాలో మోది దిష్టిబొమ్మ దహనం..!

షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 9): షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు బుధవారం పట్టణ ముఖ్య కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వం పెంచిన సిలిండర్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య డిమాండ్ చేశారు. చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మోది దిష్టిబొమ్మను దాహనం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై చిన్న చూపు చూస్తూ సిలిండర్ ధరలను పెంచుతున్నారని ఇప్పటికి 9 సార్లు పెట్రోల్ ధరలు పెంచిందని దీనివల్ల ప్రజలపై మరింత భారం పడుతుందని పెంచిన సిలిండర్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ ముఖ్య కూడలిలో కాసేపు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ మహిళా నాయకురాలు నాగమణి, కాంగ్రెస్ గిరిజన నేత రఘు నాయక్, చెన్నయ్య లు మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పటికే నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద, మధ్య తరగతి వర్గాలపై సిలిండర్ ధరను రూ.50 పెంచి భారం మోపడం సరైంది కాదన్నారు. పెంచిన గ్యాస్ సిలిండర్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.





ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్, నేతలు రఘు నాయక్, అగ్గనూర్ బస్వ%శీ%, ఇబ్రహీం, గూడ వీరేశం, అమేర్, విజయ్ కుమార్ రెడ్డి, వీరేశం, జ్రుమద్ ఖాన్, అందే మోహన్ ముదిరాజ్, మదన్ మోహన్ రెడ్డి, అన్వర్, సందీప్ గౌడ్, నాగమణి, కృషావేణి, ముబారక్ అలీ ఖాన్,ఖదీర్, శ్రీధర్, రవితేజ, అర్జున్ లక్ష్మన్, అనిల్, సత్తయ్య, చంద్రశేఖర్ అప్ప, ప్రదీప్, మధు, రవీందర్ గౌడ్, సత్తయ్య, సాయి, జగదీశ్, కరుణాకర్, బలరాజ్ యాదవ్, దిలీప్,వాసు,వంశీ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# వీటి నగర్ (మాల్ )లో వెలగని ఆకాశ దీపాలు

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఫిబ్రవరి 9 చింతపల్లి మండలం మాల్ వీటి నగర్ గొడకొండ్ల గ్రామం లో గత నెల రోజుల నుండి హైదరాబాద్-నాగార్జునసాగర్ రహదారి వెంట ఉన్నటువంటి విద్యుత్ ఆకాశ దీపాలు (ఐమాక్స్ లైట్లు) వెలగకపోవడంతో ప్రధాన రహదారి అంధకారంగా మారింది. ప్రతినిత్యం ఎన్నో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటారు. అయితే రోడ్డుపై సరైన వెలుతురు లేకపోవడంతో ఎప్పుడు ఏ వాహనానికి ప్రమాదం పొంచి ఉందో తెలియని పరిస్థితి దాపురించింది. రాత్రి సమయంలో వాహనదారులు, పాదచారులు రోడ్డు వెంట వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఈ విషయమై పలుమార్లు గ్రామపంచాయతీ సెక్రటరీకి, మండల ఎంపీడీవో దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారు తప్ప సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీలపై స్పెషల్ అధికారులు ఉన్నప్పటికీ వారు ఏనాడు గ్రామాలలో నెలకొని ఉన్న సమస్యలపై దృష్టి సారించడం లేదని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. స్పెషల్ అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామాలలో సమస్యలు పేరుకు పోతున్నాయి తప్ప తీర్చేవారు కరువయ్యారని అంటున్నారు. ఇకనైనా సంబంధిత మండల అభివృద్ధి అధికారి, లేదా స్పెషల్ అధికారి, మాల్ వీటి నగర్ గ్రామాన్ని సందర్శించి రోడ్డుపై వెలగనటువంటి విద్యుత్ ఐమాక్స్ లైట్ల సమస్యను వెంటనే పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



# పోషణ పక్షం పై గర్భిణీలకు అవగాహన సదస్సు

యాచారం సూర్య న్యూస్ ( ఏప్రిల్ 09):. సిడిఎస్ ప్రాజెక్ట్ ఇబ్రహీంపట్నం అంగన్వాడి సెంటర్, పోషణ పక్షం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వినీత దేవి హాజరయ్యారు. బుధవారం అనంతరం ఆమె మాట్లాడుతూ.. మండల పరిధిలో నల్లవెల్లి గ్రామంలో పోషణా అనేది గర్భిణీలు, బాలింతలు, పిల్లల పోషకాలు లోపాన్ని తగ్గించేందుకు, వారిని ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు అంగన్వాడి ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తున్నారు. తల్లులకు, పిల్లలకు, పెద్దలకు, కిశోర పిల్లలకు, ప్రతి గర్భిణీ అంగన్వాడి సెంటర్ లో పేరు నమోదు చేసినప్పటి నుండి తొమ్మిది నెలల వరకు, బిడ్డ పుట్టినప్పుడు తల్లిపాలు మాత్రమే త్రాగాలి. రెండు సంవత్సరాల పిల్లలకు టీకాలు తప్పనిసరి, బిడ్డ ఎదుగుదల అభివృద్ధికి, ప్రతి తల్లి భాధ్యత



తీసుకోవాలి. గర్భిణీ లు పౌష్టిక ఆహారం తీసుకోవాలి. ఎప్పటికప్పుడు గ్రామాలలో ఆశా వర్కర్లకు అందుబాటులో ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో యాచారం సూపర్వైజర్ తులసి, ఏఎన్ఎం కే సుగుణ, అంగన్వాడి సెంటర్ టీచర్లు ఎంపీ సిరాజ్ బేగం, కే యాదమ్మ, జి జ్యోతి, ఏం దివ్య, ఆశ వర్కర్లు వివో చంద్రకళ, డి రాణి, డి శివాని తదితరులు పాల్గొన్నారు.

# తులేకలాన్ లో గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 9

ఇబ్రహీంపట్నం మండలం తులే కలాన్ (పెత్తుల్ల) గ్రామంలో అమెజాన్ వారి సహకారం తో నిర్మించ తలపెట్టిన నూతన గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు బుధవారం శంకుస్థాపన చేసిన ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి. ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధు సూదన్ రెడ్డి, అమెజాన్ ప్రతినిధులు పార్థసారథి, నియోజకవర్గం లోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

# శ్రీకూర్మాచల సీతారామచంద్రస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ ఆవిష్కరణ



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 9

చింతపల్లి మండలం మోదుగుల మల్లేపల్లి గ్రామంలో ఈనెల 22 నుండి 26 వరకు జరిగే శ్రీశ్రీశ్రీ కూర్మాచల సీతారామచంద్ర స్వామి వార్షిక బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహించేందుకు బుధవారం దేవరకొండ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతి ఏట జరుపుకునే విధంగా ఈ సంవత్సరం కూడా స్వామివారి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేస్తున్నామని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామి వారి ఆశీస్సులు పొందాలని వారు కోరారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నల్లగొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, పిఎసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, సతీష్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు బాలునాయక్, దొండేటి మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీను నాయక్, రమేష్ నాయక్, గండు శ్రీను, గండు వెంకటయ్య, గడియ యాదయ్య, ముద్దం కృష్ణయ్య, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వీటి నగర్ (మాల్ )లో వెలగని ఆకాశ దీపాలు



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 9): కేశంపేట్ మండల పరిధిలోకొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ శిబిరంలో 250 మంది కండ్లు పరీక్షించుకోగా, వీరిలో 50 మందికి కంటి శాస్త్ర చికిత్సలు అవసరమని, 44 మందికి కళ్ళ అద్దాలు అవసరమని డాక్టర్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కామ్లెకార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, మాజీ కోఆప్షన్ మెంబర్ జమాల్ ఖాన్, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, లక్ష్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, కర్నాటి మాధవి దర్శన్, కృష్ణ, కల్పన వెంకటేష్, మహేందర్ రెడ్డి. నాయకులు అల్లే సంతోష్, తట్టేపల్లి రమేష్, చుక్క శ్రీను, తట్టేపల్లి శ్రీను, మహేష్, బాలయ్య గౌడ్, వైద్య సిబ్బంది డాక్టర్ వంశీ, భాను, కవిత తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగితే కేసులు నమోదు చేస్తాం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 9): శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా గ్రామాల్లో, పట్టణాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా , ప్రజలకు భద్రతభావం కలిగే విజిబుల్ పోలీసింగ్ కి అధిక ప్రాధాన్యత ఇస్తూ పకడ్బందీగా అమలు చేయాలని కేశంపేట్ పోలీస్ సిఐ నరహరి ఆదేశాల మేరకు బుధవారం కేశంపేట్ పోలీస్ ఎస్ ఐ రాజకుమార్, సిబ్బంది అల్వాల్, కొత్తపేట గ్రామాలలో వాహనాలు, కిరాణా షాపులు తనిఖీ చేయడం, జరిగిందని మరియు బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. కేశంపేట్ సిఐ మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశంలో మద్యం తాగరాదని, మరియు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసు అధికారి తెలిపారు.

### కొత్తపేటలో విజయవంతమైన

## నేత్ర వైద్య శిబిరం



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (ఏప్రిల్ 9): కేశంపేట్ మండల పరిధిలోకొత్తపేట గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో, ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్యంతో నేత్ర వైద్య శిబిరం ఏర్పాటు చేయడమైనది. ఈ శిబిరంలో 250 మంది కండ్లు పరీక్షించుకోగా, వీరిలో 50 మందికి కంటి శస్త్ర చికిత్సలు అవసరమని, 44 మందికి కళ్ళ అద్దాలు అవసరమని డాక్టర్లు నిర్ధారించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట మాజీ సర్పంచ్ కావ్లెకార్ నవీన్ కుమార్, మాజీ ఎంపీటీసీ మల్లేష్ యాదవ్, మాజీ కోఆప్షన్ మెంబర్ జమాల్ ఖాన్, ఉపసర్పంచ్ నరేష్ యాదవ్, లక్ష్మయ్య, మాజీ వార్డ్ సభ్యులు జగన్ రెడ్డి, కర్నాటి మాధవి దర్శన్, కృష్ణ, కల్పన వెంకటేష్, మహేందర్ రెడ్డి. నాయకులు అల్లే సంతోష్, తట్టేపల్లి రమేష్, చుక్క శ్రీను, తట్టేపల్లి శ్రీను, మహేష్, బాలయ్య గౌడ్, వైద్య సిబ్బంది డాక్టర్ వంశీ, భాను, కవిత తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ కి కొత్త బాస్ ఎప్పుడు?

తెలంగాణ- సూర్య టుడే:తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎవరు ఎంపిక కాబోతున్నారు? అధ్యక్షుడి ఎన్నికపై ఎప్పటి వరకు క్లారిటీ వస్తుంది.? ఆశవహుల్లో ఎవరిని పదవి వరించనుంది. ఈ ప్రశ్నలన్నిటికి సమాధానం ఇప్పట్లో దొరికే అవకాశం లేదని చర్చ జరుగుతోంది. తెలంగాణలో బీజేపీ అధ్యక్ష పదవికి ఎవరిని ఎంపిక చేయాలోనని ఆ పార్టీ మల్లగుల్లాలు పడుతోంది. ప్రస్తుతం అధ్యక్షుడిగా ఉన్న కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి మరికొన్ని రోజులు మాత్రమే పార్టీకి రాష్ట్ర నాయకుడిగా పని చేయనున్నారు. ఆయన తర్వాత ఎవరిని నియమించాలని కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. కానీ తుది నిర్ణయానికి రాలేకపోతున్నారు బీజేపీ పెద్దలు. మీడియాలో, రాజకీయ సర్కిళ్లలో కొంత మంది పేర్లు అప్పుడప్పుడూ వినిపిస్తున్నప్పటికీ...అవన్నీ పుకార్లేనని ఎప్పటికప్పుడు తేలిపోతోంది. ఇప్పటికే సంస్థాగత పార్టీ నిర్మాణంపై దృష్టి పెట్టిన బీజేపీ...అనేక చర్చలు, సంప్రదింపులు జరిపింది. ఇక వీటిని పూర్తి చేసుకుంటూ వస్తున్న బీజేపీ...రాష్ట్ర నాయకత్వాన్ని మాత్రం డిసైడ్ చేయలేకపోతోంది. ఇదిలా ఉండగానే నేతలు పదవి కోసం ఢిల్లీలో పైరవీలు చేస్తూనే ఉన్నారు.

అధ్యక్ష పదవికి పోటీ పడుతున్న వారిలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ మేడ్చల్ మల్కాజ్ గిరి ఎంపీ ఈటల రాజేందర్, ఎంపీ డీకే అరుణ, ధర్మపురి అర్వింద్ ఉన్నారు. అలాగే పార్టీలో మరికొందరు సీనియర్లు కూడా ఈ పదవి దక్కుతుందని ఎదురుచూస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఈటల రాజేందర్ కే ఇస్తారని ప్రచారం జరిగింది. ఈ ఊహాగానాలకు తగ్గట్టుగానే ఈటల రాజేందర్ కూడా ఢిల్లీలో సమావేశాలు, బలప్రదర్శనలు చేశారు. ఆ తర్వాత డీకే అరుణ పేరు వినిపించింది. కానీ ఫైనల్ కాలేదు. అర్వింద్ కూడా అవకాశం ఇస్తారని కూడా చర్చ జరిగింది. వీరందరూ కాదు...కిషన్ రెడ్డినే మూడోసారి నియమిస్తారని కూడా వార్త చక్కర్లు కొట్టింది. ఇక బండి సంజయ్ కి మళ్లీ ఇస్తే బీజేపీ పరుగులు పెడుతుందని ఆయన వర్గం జోరుగా ప్రచారం చేసింది. కానీ ఇవన్నిటిలో ఏది ఫైనల్ కాలేదు. దీంతో అధ్యక్షుడి నియామకం పెండింగ్ లో పడింది. పదవి వస్తుందనే ఆశలో నేతలంతా...పార్టీ అధిష్టానం నిర్ణయం తీసుకోకపోవడంతో...ఏం చేయాలో పాలుపోని స్థితిలో ఉన్నారట. ఇక కిషన్ రెడ్డి సూచించిన కొంత మంది పేర్లను పరిశీలించినప్పటికీ...వారిని పక్కనపెట్టిందని కూడా టాక్. ఈటల రాజేందర్ కు బయటి నుంచి వచ్చిన వ్యక్తి పదవి కట్టబెట్టడంపై సీనియర్లు సుముఖంగా లేరట. డీకే అరుణ, అర్వింద్ నేతలను వేర్వేరు కారణాలతో పక్కనపెట్టారని అంటున్నారు. ఈ కారణాలతో పాటు జాతీయ స్థాయిలో కూడా పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకోవడం బీజేపీకి సవాలుగా మారింది. జేపీ నడ్డా పదవీకాలం ముగియడంతో ఎవరిని నియమించాలో నిర్ణయించలేని స్థితిలో ఉన్నారట. దీంతో అటు జాతీయ అధ్యక్షుడు, రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై తీవ్ర మల్లాగుల్లాలు పడుతున్నారు. జాతీయ నాయకత్వాన్ని ఎంపిక చేసినప్పటికీ, రాష్ట్రంలో మాత్రం ఇప్పట్లో తేల్చే అవకాశం లేదని చర్చ జరుగుతోంది.

## తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి ఏప్రిల్ 9తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారులు. 21వ తారీకు నిర్వహించబోయే తెలంగాణ ఉద్యమకారుల ప్లీనరీ పోస్టర్ ను ఎమ్మెల్యే చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరణ చేశారు. అదేవిధంగా అదేవిధంగా ఉద్యమ కాలంలో వారి బాధలు విన్నవించుకున్నారు. అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు కచ్చితంగా ఉద్యమకారులకు ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి, దక్షిణ తెలంగాణ కన్వీనర్ శ్యామల, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి బోసు పల్లి వీరేశం,నక్క జంగయ్య,నరేందర్, బాబూలాల్,లింగమయ్య , సీనియర్ నాయకులు శేఖర్ మామ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.